www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 20, నవంబర్ 2024 పేజీలు: 04



# శాఖల మధ్య సమన్వయ లోపం



- విద్యుత్, మునిసిపల్ శాఖల మధ్య లోపించిన సమన్వయం
- విద్యుత్ శాఖ నరికిన చెట్ల కొమ్మలను తొలగించ మంటున్న మునిసిపల్ జవాన్
- తీగల పైన ఉన్న కొమ్మలను కత్తిరించడమే తమ పని తప్ప తొలగించడం కాదు
- విద్యుత్ శాఖ ఏఈ రాజయ్య గౌడ్
- తాను చెప్పి తొలగింప చేస్తానని చేతులెత్తేసిన మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్
- రోడ్లపైనే చెట్ల కొమ్మలు
- కాలనీ వాసులకు, వాహనదారులకు తప్పని తిప్పలు
- నంది హిల్స్‌లోని ఎమ్మెల్యే నివాసానికి కూతవేటు దూరంలో చోటు చేసుకున్న వైనం

3లో



# కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

- కేసీఆర్ అనే మొక్కను మళ్లీ మొలకెత్తనివ్వం రాసి పెట్టుకోండి..
- సీఎం రేవంత్ రెడ్డి



వరంగల్ బ్యూరో, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 19:

వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మిగతా 2లో..

# పాలకుర్తి గడ్డపై రాజకీయ రాక్షసుడిని ఓడించిన ఆడబిడ్డే.. యశస్వినిరెడ్డి



- రాజకీయ కొండనే ఓడించింది యశస్విని రెడ్డి..
- ఒక్కసారిగా జై యశస్వినిరెడ్డి నినాదాలతో మార్మోగిన ప్రాంగణం
- వరంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి

హనుమకొండ, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 19:

మంగళవారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరిగిన ఇందిర మహిళా శక్తి సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆడబిడ్డలకు అవకాశాలను అందించాలని బాధ్యత మా ప్రభుత్వం మీద ఉన్నది అని.. మిగతా 2లో..

# కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

(మొదటిపేజీ తరువాయి..)

మంత్రి, ఇంచార్జి మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. ఏడాది పాలన పూర్తి సందర్భంగా హనుమకొండ లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవ సభలో సీఎం పాల్గొన్నారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణ లో మాత్రం ఇప్పటివరకు ఒకే ఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదని, ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు. "వరంగల్ గడ్డ నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రూ.2లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం" అని సీఎం ప్రకటించారు.



### ఒక్కసారి ఓడిస్తే.. ప్రజల మొహం చూడరా?

భారాస అధినేత,మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు. తెలంగాణను అవమానించిన, వ్యతిరేకించిన ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు.గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. పాలకుర్తి గడ్డపై రాజకీయ రాక్షసుడ్ని ఓడించింది ఆడబిడ్డే.యశస్విని రెడ్డి

### రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నాం: భట్టి

అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. హనుమకొండలో ప్రజా పాలన విజయోత్సవ సభలో భట్టి మాట్లాడారు. "వచ్చే పదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల మేర వడ్డీ లేని రుణాలిస్తాం.వారిని లక్షాధికారులను చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చే కార్యక్రమాలను చేపడుతున్నాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం వారికి కల్పిస్తున్నాం" అని భట్టి తెలిపారు. వరంగల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. డిజిటల్ విధానంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించారు. కాళోజీ జీవిత విశేషాలను తెలిపేలా కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు తిలకించారు. కళాక్షేత్రం ముందు ఏర్పాటు చేసిన కాళోజీ విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు.

### వరంగల్‌ను మహానగరంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొంగులేటి

వరంగల్ ను మహానగరంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు మంత్రి పొంగులేటి. వరంగల్ లో జరిగిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తీసుకొచ్చిన ధరణీతో ఏం జరిగిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు.అందుకే దేశానికి రోల్ మోడల్ అయ్యే రెవెన్యూ చట్టాన్ని తీసుకొస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం పని చేస్తుందని తెలిపారు. వరంగల్ చుట్టూ ఉన్న ఔటర్ రోడ్డును పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు వరంగల్‌కి రూ.5213 కోట్లు కేటాయించామని తెలిపారు మంత్రి పొంగులేటి. ఇచ్చిన ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. ఈ ప్రాంత చిరకాల వాంఛ అయిన మామూనూరు ఎయిర్ పోర్టును అతి త్వరలోనే ఇందిరమ్మ ప్రభుత్వంలో పూర్తి చేయబోతున్నట్టు చెప్పారు. ఈ ఎయిర్ పోర్టు కోసం భూసేకరణ నిమిత్తం రూ.205 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. వరంగల్ అభివృద్ధి కోసం అద్భుతమైన మాస్టర్ ప్లాన్ రూపొందించామని తెలిపారు.



## పాలకుర్తి గడ్డపై రాజకీయ రాక్షసుడ్ని ఓడించిన ఆడబిడ్డే.. యశస్వినిరెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసిఆర్ మంత్రి వర్గంలో ఒక ఆడబిడ్డకు కూడా మంత్రిగా లేకపోయినా ఐదు సంవత్సరాలు మౌనంగా ఉన్న తెలంగాణ ఆడబిడ్డలు ఆ తర్వాత ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి మంత్రివర్గంలోనే మీ అభిమాన నాయకురాలు కొండ సురేఖ,సీతక్క మంత్రివర్గంలో ఈ ఓరుగల్లు గడ్డమీద నుంచి ఈ ఆడబిడ్డలను మంత్రివర్గంలో ప్రముఖ స్థానం ఇచ్చి ఈ నాటి సభ నాయకత్వం ఆడబిడ్డ చేతిలోన పెట్టడం జరిగింది.. అని ఇదే కాదు వరంగల్ పార్లమెంట్ నుండి కూడా డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ సభ్యురాలుగా ఈ తెలంగాణ రాష్ట్రం నుంచి పార్లమెంట్‌లో గలం విప్పుతుందంటే పార్లమెం టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని అని, అదే కాదు మీకు అందరికీ తెలుసు పాలకుర్తిలో ఒక రాక్షసుడు అక్కడ రాజ్యం ఏలుతుంటే మీ యశస్విని రెడ్డి ఆ రాక్షసుడి కొండను బద్దలు కొట్టింది అని, ఆయన పెద్ద రాజకీయ కొండను ఎట్లా ఢీ కొడతారని పాత్రికేయులు అడిగితే కొండా అయిన బండ అయిన దెబ్బ కొడితే పగులుతుందని చెప్పి ఆ రాజకీయ రాక్షస కొండను బద్దలు కొట్టి పాలకుర్తి గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసిన యశస్విని రెడ్డి ఆడబిడ్డ అని సంగతి నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నను అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు సీఎం. ఈ మాట అనడంతోటే కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు ఒక్కసారిగా జై యశస్విని రెడ్డి అనే నినాదాలతో సభ ప్రాంగణం మార్మోగింది దీంతో కార్యకర్తల్లో ఉత్సాహం పొంగిందని పాలకుర్తి పార్టీ కార్యకర్తలు చెప్పుకొచ్చారు

## పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**- అధికారులతో వివిధ బస్తి, కాలనీలను సందర్శించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్..**

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్-నవంబర్ 19:

ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని వివిధ కాలనీ, బస్తీలను అధికారులతో కలిసి, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... ప్రజలకు ఇబ్బందులు కలవకుండా పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ కాలనీ ప్రెసిడెంట్ సాయిల్, సుందర్ శేఖర్ రాములు కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నేతలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజా పాలన విజయోత్సవ సభకు తరలిన పదవ వార్డు కాంగ్రెస్ నాయకులు

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 19:

హనుమకొండలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభకు తొర్రూర్ మున్సిపాలిటీ పడవవార్డ్ నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. విజయోత్సవ సభకు వెళ్లే వాహనాన్ని కాంగ్రెస్ పార్టీ పదవ వార్డు కౌన్సిలర్ దొంగరి రేవతి-శంకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పునరంకితమవుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులుగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పరుగులు పెడుతుందని స్పష్టం చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు వసతి, 500లకే సిలిండర్, 200యూనిట్ల గృహ విద్యుత్తు, విద్యార్థులకు హాస్టల్ చార్జీల పెంపు, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కుల గణనతో బలహీన వర్గాల అభివృద్ధికి సర్వే చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# శాఖల మధ్య సమన్వయ లోపం

**-విద్యుత్, మునిసిపల్ శాఖల మధ్య లోపించిన సమన్వయం.**

**-విద్యుత్ శాఖ నరికిన చెట్ల కొమ్మలను తొలగించమంటున్న మునిసిపల్ జవాన్.**

**-తీగల పైన ఉన్న కొమ్మలను కత్తిరించడమే తమ పని తప్ప తొలగించడం కాదు.**

**-విద్యుత్ శాఖ ఏఈ రాజయ్య గౌడ్.**

**-తాను చెప్పి తొలగింపు చేస్తానని చేతులెత్తేసిన మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్.**

**-రోడ్లపైనే చెట్ల కొమ్మలు.**

**-కాలనీ వాసులకు, వాహనదారులకు తప్పని తిప్పలు.**

**-నంది హిల్స్ లోని ఎమ్మెల్యే నివాసానికి కూతవేటు దూరంలో చోటు చేసుకున్న వైనం.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
విద్యుత్ తీగల కింద ఏపుగా పెరిగిన కొమ్మలను విద్యుత్ శాఖ ఏఈ రాజయ్య గౌడ్ నాలుగు రోజుల క్రితం నరికి వేయించాడు. ఈ క్రమంలో రోడ్లపై ఎక్కడపడితే అక్కడ జనావాసాల ఇండ్ల ఎదుట కొమ్మలను నరికి రోజుల తరబడి అలాగే వదిలివేయడంతో కాలనీవాసులతోపాటు, వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎమ్మెల్యే నివాసానికి కూత వేటు దూరంలో మొదలుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వెనక భాగంలో చెట్లను నరికి కళాశాల కిటికీలు మూసుకుపోయేలా చెట్ల కొమ్మలను వదిలివేయడంతోపాటు కాలనీలోని అంతర్గత రోడ్లపై అలాగే వదలడంతో సమస్యలు ఏర్పడుతున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు వాటిని తొలగించడం మా



పని కాదని తాము కేవలం విద్యుత్ తీగల కు తగలకుండా కొమ్మలను ఎప్పటికప్పుడు నరికి వేస్తుంటామని కింద పడిన వాటిని మునిసిపల్ అధికారులు తొలగించాలని ఏఈ రాజయ్య గౌడ్ చెబుతున్నారు. ఇదే విషయమై మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ను సంప్రదించగా మునిసిపల్ పరిధిలోని ప్రజలకు అసౌకర్యం కలగకుండా వెంటనే తొలగిస్తామని చెప్పినా నేటికీ తొలగించకపోవడంతో ఆయన హామీ నీటి బుడగలాగా మారిపోయింది.

**జవాన్ జబర్దస్త్**

మునిసిపల్ పరిధిలో పలు వార్డుల్లో నెలకొన్న అసౌకర్యాలను తొలగించేందుకు, పారిశుద్ధ్య పనులను మెరుగుపరిచేందుకు మునిసిపల్ కార్మికులపై పర్యవేక్షకులుగా జవాన్లను ఏర్పాటు చేస్తారు. ఎమ్మెల్యే నివాస ప్రాంత పరిధికి చెందిన జవాన్ మన్యం విద్యుత్ శాఖ అధికారులు నరికివేసిన కొమ్మలను తరలించేందుకు బిల్లులు పొందుతారని వారే తొలగించాలని ఫోకస్ న్యూస్ ప్రతినిధికి బదులిచ్చారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని తొలగించాలని సూచించినా వాటిని



తొలగించేందుకు ససేమిరా నిరాకరించాడు. మునిసిపల్ యంత్రాంగానికి సమాచారం చేరవేసి ఎలా ముందుకు వెళ్లాలో వ్యవహరించకుండా విద్యుత్ శాఖ అధికారులే దొంగ బిల్లులు పెట్టుకుంటారని వారే తొలగించాలని తమకు ఎలాంటి సంబంధం ఉండదని తీవ్ర ఆరోపణలు చేశారు. కనీసం ఎమ్మెల్యే నివాసం ఉండే ప్రాంతం తో పాటు మహిళా డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థినులకు చెట్ల కొమ్మల వల్ల కిటికీల నుంచి వెలుతురు రాకుండా చీకటి ఉంటుందని ఆలోచన కూడా లేకుండా సదరు జవాన్ జబర్దస్త్ గా సమాధానం ఇచ్చాడు. అధికార యంత్రాంగం కంటే ఇతర శాఖల అధికారుల పైనే నిందలు వేసే దుస్థితికి దిగజారుతూ తనకు తాను సమర్థించుకునే ప్రయత్నం చేశాడు. మునిసిపాలిటీకి టాక్సీ ల పేరిట వేలాది రూపాయలు చెల్లిస్తున్నప్పటికీ తమకు కలిగిన అసౌకర్యాన్ని తీర్చలేని బాధ్యతారాహిత్యమైన జవాన్ ను విధుల నుంచి తొలగించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా ఒక పని చేసేటప్పుడు మునిసిపల్ పరిధిలో ఉందో లేదో సంబంధిత శాఖ అధికారులను అడిగి మసలుకోవడం మాని తానే ఉన్నతాధికారి అన్నట్లుగా ఫోజులు కొడుతూ నాలుగు, ఐదు రోజులుగా రోడ్లపై పడి ఉన్న చెట్ల కొమ్మలను తొలగించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండడం విడ్డూరంగా ఉంది.



## అవగాహన లేని ఆరోపణలు చేయడం బిఆర్ఎస్ మైనారిటీ నాయకులకు తగదు

**-కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
తమ అధినేత ఎమ్మెల్యే మేఘారెడ్డిపై అవగాహన లేని ఆరోపణలు చేయడం ముస్లిం మైనారిటీ బి ఆర్ ఎస్ నాయకులకు తగదని కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు అన్నారు. మంగళవారం నంది హిల్స్ లో గల ఎమ్మెల్యే నివాసంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లతీఫ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నల్ల చెరువు కాంట్రాక్టు పనులు ఎమ్మెల్యే మేఘారెడ్డి చేస్తూనే రోడ్ల వెడల్పులో కోల్పోయిన మహబూబ్ సుబహాని దర్గాను నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. దర్గా నిర్మాణం చేసినప్పటికీ పైసా బిల్లు చేసుకోకుండా తన ఉదారత్వాన్ని చాటుకున్నారని చెప్పారు. దర్గాను ఎమ్మెల్యే మెగా రెడ్డి తన సొంత నిధులతో నిర్మించాడని తాము ఎక్కడైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని మీరు కూడా సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. మీ నాయకుడు చేపట్టిన దర్గాల నిర్మాణంలో సీకులు సిమెంటు ఇచ్చి అసంపూర్తిగా పనులు వదిలిపెట్టారని విమర్శించారు. మారెమ్మ కుంటలో అతి పురాతనమైన కబరస్థాన్ కబ్జా వ్యవహారంలో మధ్యవర్తిగా కీలక పాత్ర పోషించింది టిఆర్ఎస్ మైనారిటీ నాయకుడే కదా అంటూ సవాల్ చేశారు. కబరస్థాన్ కాంపౌండ్ నిర్మాణాన్ని కొరకై ముస్లిం యువకులు, మత పెద్దలు అందరూ కలిసి పోరాటం చేసి అప్పటి మున్సిపల్ పాలకవర్గం తీవ్ర ఒత్తిడి చేసి ప్రహరీ నిర్మాణం చేశారని తెలిపారు. ఇందులో టిఆర్ఎస్ పాత్ర ఏమీ లేదన్నారు. ఇంకోసారి మా ఎమ్మెల్యే పైన, కాంగ్రెస్ పార్టీ పైన విమర్శలు చేసేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లతీఫ్ వక్ఫ్ బోర్డ్ మెంబర్ సలీం కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మన్సూర్ అలీ ఎండి. పజిల్ అస్లాం వసీం ఇర్ఫాన్ సోఫీ తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆటల పోటీలు : జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. శిరీష

మహబూబాద్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 19



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం-2024 పురస్కరించుకొని దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలు తేదీ.23-11-2024 న జిల్లాలో దివ్యాంగులకు ఈ నెల 23న ఎన్.టి.ఆర్ స్టేడియం మహబూబాబాద్ నందు దివ్యాంగులకు ఆటల పోటీలు జరుగునని, జిల్లా స్థాయిలో జరిగే ఆటల పోటీలలో పాల్గొనే దివ్యాంగులు జూనియర్ విభాగం వయస్సు వారు 10-17 సంవత్సరాలు సీనియర్ విభాగంలో 18-54 సంవత్సరాలు వారికి షాట్పుట్, చెస్, క్యారమ్ పోటీలు బాల బాలికలకు విడివిడిగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నాము. కావున ఈ పోటీలలో స్పెషల్ స్కూల్ పిల్లలు, దివ్యాంగులు పాల్గొని జిల్లా స్థాయి ఆటల పోటీలను దిగ్విజయం చేయవలసినదిగా, జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఉన్న వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడునని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. శిరీష నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరముల కొరకు 9133415312 సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**-ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఇందిరా కాలనీ, గాంధీ చౌక్ మీదుగా ఇందిరా పార్కు వరకు భారీ ర్యాలీ తీశారు. అనంతరం ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు విజయ చందర్ మాట్లాడుతూ 1938లో ఇందిరా గాంధీ ంధీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరి 1966 లో లాల్ బహదూర్ శాస్త్రి మరణానంతరం తదుపరి ఎన్నికలు జరిగే వరకు ఇందిరా గాంధీ మొదటి మహిళా ప్రధానమంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. 1967లో జరిగిన ఎన్నికల్లో జరిగిన ఎన్నికల్లో గెలిచి ప్రజాస్వామ్యానికి నాయకత్వం వహించడానికి మొదటి మహిళగా ఇందిరా గాంధీ పనిచేశారన్నారు. ఇందిరా గాంధీని ఉక్కు మహిళగా పిలవడంతోపాటు గరీబి హటావో నినాదంతో నిరుపేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందన్నారు.

కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ కౌన్సిలర్లు సత్యమ్మ శరవంద చంద్రకళ ఎల్ఐసి కృష్ణ వెంకటేష్ భాషా నాయక్ జయసుధ మధు గౌడ్ జంపన్న యాదవ్ సుమిత్ర యాదగిరి భువనేశ్వరి శ్యామ్ కుమార్ నాయకులు ఎస్ ఎల్ ఎన్ రమేష్, రహీం, కృష్ణ బాబు, నందిమల్ల చంద్రమౌళి, ద్యారపోగు వెంకటేష్, ఎండి. సలీం, ఎండి. లతీఫ్, సురేష్, ఆదిత్య పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలు

**తొలి ప్రధానిగా ఎన్నో సంస్కరణాలను అమలు చేసిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ**

**బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన్న ప్రతాప్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 19:



భారతదేశ తొలి ప్రధానిగా ఇందిరా గాంధీ ఎన్నో సంస్కరణలను అమలు చేశారని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయిన్ పల్లిలోని ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ... నాలుగు సార్లు ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నో సేవలు చేశారని, ఆమె ప్రధానిగా ఎన్నో సంస్కరణలను అమలు చేశారని, అవి నేటికీ అమలవుతున్నాయని, ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయమని తెలిపారు. భారతదేశాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్లడానికి ఆమె చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరికృష్ణ, రియాజ్ గుడ్డు బాయ్, మౌలా, చోటు, రాజు, ముఖేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ 1వ వార్డు మహిళ అధ్యక్షురాలు వందన, పద్మావతి, పద్మలత, సోనీ, సరిత, ఆంటోనీ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వరంగల్ బహిరంగ సభలో మాట్లాడిన అంశాలపై భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి స్పందించారు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) నవంబర్ 19



ప్రాంతం వాడు మోసం చేస్తే పాతిపెట్టాలని కాళోజీ చెప్పినట్టు చేయాల్సి వస్తే... అందరికంటే ముందు రేవంత్ రెడ్డినే చేయాలి... అతి పెద్ద తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి....

తెలంగాణ ఉద్యమం సమయంలో నువ్వు ఎక్కడున్నవ్...? ఏ పొక్కలో దాక్కున్నవ్...? ఏనాడైనా జై తెలంగాణ అని నినదించినవా...? నువ్ చేసిన ఉద్యమాలేంటి...?

తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎత్తిన బుడ్డర్ ఖాన్... నువ్వు తెలంగాణ గురించి మాట్లాడడమా..?

తెలంగాణ సాధన కోసం పోరు యాత్ర చేసింది... కిషన్ రెడ్డి... పార్లమెంటులో బిల్లు పాస్ కావాలని నిరాహార దీక్ష చేసింది.. కిషన్ రెడ్డి...

నాడు జేఏసీలో భాగంగా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నది కిషన్ రెడ్డి... కిషన్ రెడ్డి అప్పుడు తెలంగాణ కోసం ఉద్యమాలు చేస్తే నువ్వు సమైక్యాంధ్ర కోసం సహకరించిన విషయం మరచిపోయావా...?

పూటకో పార్టీ మారిన చరిత్ర నీది... ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకం నీది... ఎక్కడ అవకాశం ఉంటే అక్కడికి చేరే పచ్చి అవకాశవాదివి... నీతి నిజాయితీ, నైతిక విలువలకు పెద్దపీట వేసే కిషన్ రెడ్డి గారి గురించి మాట్లాడే అర్హత నీకు లేనే లేదు...

కిషన్ రెడ్డి ఎలాంటి వారు యావత్ తెలంగాణ మొత్తం తెలుసు... మీ సోనియమ్మ నిలబెట్టిన అభ్యర్థిపైనే గెలిచిన వ్యక్తి కిషన్ రెడ్డి...

తెలంగాణ కోసం 1300 మంది ఆత్మబలిదానాలు చేసుకుంటే నువ్వే సోనియా గాంధీని బలిదేవత అని అన్నవ్.. దెయ్యం అని చెప్పినవ్.. నువ్వు మరిచిపోయావేమో... తెలంగాణ సమాజానికి గుర్తుంది... ఆ వీడియోలు ఇంకా ఉన్నయ్... కావాలంటే నీకు చూపిస్తం...

1300 మంది ఆత్మహత్యలు చేసుకుంటే... ఆ చితి మంటలపై చలి కాచుకున్న పార్టీ కాంగ్రెస్... చివరకు గత్యంతరం లేని పరిస్థితుల్లో తెలంగాణ ఇచ్చిందే తప్ప తెలంగాణపై ప్రేమతో కాదు...

తెలంగాణ రక్త పిశాచి సోనియా గాంధీ కాళ్లు పట్టుకొని నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు తప్పితే... ప్రజల అభిమానంతో కాదు...

సోనియా కాళ్లు కడిగి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు నెత్తిన పోసుకుంటే మాకు అభ్యంతరం లేదు...

ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు ఆశించకుండా... కేవలం తెలంగాణ ప్రజల కోసమే... బేషరతుకు నాడు తెలంగాణ బిల్లుకు మద్దతిచ్చిన పార్టీ బిజెపి....

మోదీ గారు తెలంగాణకు మద్దతిచ్చిన విషయం రేవంత్ రెడ్డి మరచిపోయాడేమో... మోదీ గారు ఏనాడు తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించలేదు...

తెలంగాణ అభివృద్ధికి కట్టుబడిన మోదీ గారు... లక్షల కోట్ల రూపాయల నిధులిచ్చింది... లెక్కలతో సహా మా కిషన్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వివరించారు... కావాలంటే అప్పటి వీడియో చూడు...

నీ దయాదాక్షిణ్యాల మీద తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ఎంపీలు గెలవలే... తెలంగాణ ప్రజలు ఓట్లు వేస్తే గెలిచినం... కావాలంటే నువ్వు సోనియా, రాహుల్ బూట్లు నాకు... మాకు అభ్యంతరం లేదు...

కిషన్ రెడ్డి యువమోర్చా నాయకుడిగా అటల్ బిహారీ వాజ్ పేయి కాలంలో పని చేశారు.. అప్పుడు ఉత్తర ప్రదేశ్ గులాంలా..?

నువ్వు ఇటలీ సోనియమ్మ గులాంవి... ఫేక్ గాంధీ కుటుంబానికి గులాంవి... తెలంగాణ ప్రజలకు నువ్వు, నీ బలిదేవత ఇచ్చిన వాగ్దానాలను మరిచి, వాటిని అమలు చేయలేక అసహనంతో అవాకులు, చెవాకులు వాగుతున్నవ్...

తెలంగాణ గడ్డ మీద సోనియమ్మ సంతకంతో ఇచ్చిన వాగ్దానాలు నిలుపుకోకపోతే... సోనియాకు తెలంగాణ గడ్డపై అడుగుపెట్టే నైతికత లేదు... మీకు ఎట్ల సమాధానం చెప్పాలో ప్రజలు నిర్ణయిస్తారు...

అనే ఘా స్పందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ భారతీ నగర్ డివిజన్ అధ్యక్షులు నందా రెడ్డి మల్లేష్, భూపాల్ రెడ్డి, రాజు, పెంట రెడ్డి, రమేష్ గుప్తా భారతీయ జనతా పార్టీ వివిధ పదాధికారులు శక్తి కేంద్ర ఇంచార్జిలు పాల్గొన్నారు.

# ఘనంగా రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**-భారీగా హాజరైన అభిమానులు**


**-విజయవంతమైన రక్తదాన శిబిరం**

**-ముఖ్య అతిథిగా హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాచాల జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్తకోట పట్టణంలోని బిపిఆర్ గార్డెన్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రాచాల యుగంధర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరంలో రాచాల అభిమానులు యువకులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ వేడుకలకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరై రాచాలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మహిళలు ముఖ్యంగా దేవరకద్ర, వనపర్తి నియోజకవర్గాల నుంచి యువత పెద్ద ఎత్తున తరలివచ్చి రాచాల యుగందర్ గౌడ్ కు శాలువాలతో సన్మానించి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా అభిమానులను ఉద్దేశించి రాచాల మాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఎసి సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని, భావితరాల భవిష్యత్ కోసం అనునిత్యం కృషి చేస్తానన్నారు. పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా రాకెట్ స్పీడుతో వాలిపోతానని,%శ్రీ% సమాజం లో ఉన్న అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేయడ మే తన లక్ష్యమన్నారు. అన్యాయం ఎక్కడ జరిగి నా అక్కడ నిలబడి పోరాటం చేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి తనను ఆశీర్వదించిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాతమహిళలు రాచాలపై పాటలు పాడి తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందిని నిర్వాహకులు సన్మానించారు. అంతకుముందు ఉదయం చౌరస్తాలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి నివాళు లు అర్పించి అక్కడి నుంచి సభా వేదిక వరకు డప్పులతో భారీ ర్యాలీగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ప్రశాంత్,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ ఛైర్మన్ కలాం పాషా, మెడికల్ సిబ్బందితో పాటు నిర్వాహకులు వివి గౌడ్, రాఘవేందర్, సూగూరు రాజశేఖర్, అంజన్న యాదవ్,మహేందర్ నాయుడు, ముష్టి వేణు, సంపత్ కుమార్, శివ శంకర్, గౌతమ్ శంకర్ గౌడ్, రమేష్ సాగర్, శివ యాదవ్, అమ్మపల్లి బాలు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బిసి సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# అటవీ భూమిలో అనుమతులు ఇవ్వండి

**-అటవీ శాఖ అధికారులతో ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఎంపీ మల్లు రవి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పెండింగ్ పనులకు అనుమతులు ఇవ్వాలని అటవీ శాఖ అధికారులకు ఎమ్మెల్యే మేఘ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి లు విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాదులో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డోబ్రియాల్ తో చర్చించారు. వనపర్తి నుంచి బైపాస్ రోడ్డు రాజపేట తండా వరకు కొత్తకోట ఆత్మకూరు రోడ్డుకు అనుసంధానం చేయడంతో పాటు వనపర్తి పాల కేంద్రం నుంచి అంజనగిరి వరకు బైపాస్ రోడ్డు కొల్లాపూర్ రోడ్డుకు అనుసంధానం చేయనున్నారు. ఈ మేరకు సర్వే నంబర్ 55,56 నుంచి 17.139 హెక్టార్లు కేటాయిస్తూ రావాల్సిన ప్రభుత్వ అనుమతులపై చర్చించినట్లు వారు తెలిపారు. అలాగే స్పోర్ట్స్ స్కూల్ కోసం సర్వే నంబర్ 86 లో 12 ఎకరాల 8 గుంటలు సర్వే నంబర్ 25 లో 12 గుంటలు ఇతర పనుల అనుమతుల కోసం పూర్తి స్థాయిలో చర్చించి అనుమతులు పొందేందుకు కృషి చేసినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో వనపర్తి అటవీ శాఖ జిల్లా అధికారి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వంతోనే సాధ్యం

**303 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు**

**స్థానిక నాయకులతో కలిసి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ గణేష్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 19:



కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికై 303 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం నాడు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికై ప్రత్యేక ఫండ్ కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిని ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.బి దేవేందర్, బాదం బల్వంత్ రెడ్డి, శాంసన్ రాజు, నాగినేని సరిత, నందికంటి రవి, సంద్రపాటి నాగరాజు, సదానంద, మారుతి గౌడ్, కృష్ణ రెడ్డి, నరేష్ ముదిరాజ్, జమీల్, మురళీ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, రేపాల వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్ రెడ్డి, గౌరీ శంకర్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.